A అడల్ట్స్ ఓన్లీ కథ!

# పరిమళ భరితం

## వాలి హిరణ్మయీదేవి

''ఏయ్ వసు ! వాటే సర్‌ప్రైజ్. నీవిక్కడ కన్పించడం అబ్బ ఎంత సంతోషంగా వుందో తెలుసా! ఎన్నాళ్లైందే ఇక్కడికొచ్చి'' వసుధ భుజాలు పట్టుకుని ఊపేస్తూ అడిగింది సౌభాగ్య.

''అప్పుడు ఆగవే. వారి ట్రాన్స్‌ఫర్ వల్ల ఈ ఊరొచ్చాం. వచ్చి మూడునెల్లయింది. నీ అడ్రస్ తెలుసుకొని రావాలని ప్రయత్నిస్తూనే ఉన్నాను'' అంది వసుధ.

''అయితే ఇది నిన్ను ఇంటికిప్పుడే తీసుకుపోతాను'' అంది సౌభాగ్య.

''ఇప్పటికిప్పుడంటే ఎలా? పిల్లలు స్కూల్‌నుండి వచ్చే వేళయింది. లేకపోతే ఓ పనిచేద్దాం. ముందు నువ్వు మా ఇంటి కొచ్చెయ్. సాయంత్రం దాకా వుండి వెళ్దువుగానీ'' అంది కుడిచేతిలోని కూరగాయల సంచి బరువుని ఎడమచేతిలోకి మార్చుకొంటూ.

''తప్పకుండా వచ్చేదాన్నే. కానీ ఇంటికి చుట్టాలొచ్చారే. సమయానికి పనివాడు లేడని ఇలా మార్కెట్‌కి రావాల్సివచ్చింది. వచ్చిందే నయమైంది. నిన్ను కలిశాను. అయినా నీ పిల్లలు కనీసం ఇప్పుడు ఫిఫ్త్, సిక్స్త్ క్లాసులలో ఉండి ఉండాలేమో. మా పిల్లల కన్నా రెండేళ్ళేగా చిన్న. వాళ్ళు స్కూల్ నుండి ఇంటికి రాగలరేమో కదా'' మొహం కాస్త చిన్నబుచ్చుకుంటూ అంది సౌభాగ్య.

''అహ, వాళ్ళు రాలేరని కాదు, వాళ్ళొచ్చేసరికి నేనింట్లో లేకపోతే చిన్నబుచ్చుకొంటారు. ఆయనా అంతే. ఆయనొచ్చేవేళకి ఇంట్లో వుండాలంటారు. అందుకే నిన్నే రమ్మంటున్నాను. నే వస్తాగా. మీ ఇంటి అడ్రస్ ఇవ్వు'' అంది వసుధ.

''సరే పద, అలా హోటల్లో కాఫీ తాగుతూ ఓ పదినిముషాలు మాట్లాడుకొందాం. మా ఇంటి అడ్రస్ కూడా ఇస్తాను. లేదూ మీ ఇంటి అడ్రస్ చెబితే నేనొచ్చి తీసుకువెడతాను'' అంది సౌభాగ్య హోటల్‌వైపు దారితీస్తూ.

ఇక ఆమెను అనుసరించక తప్పలేదు వసుధకి. తన అడ్రస్ చెప్పింది సౌభాగ్య.

''మీ ఇంటి అడ్రస్ చాలా క్లియర్‌గా వుంది. మా ఇంటి అడ్రస్ రాసిచ్చినా ఆ సందుగొందుల్లో కనుక్కోవడం నీకు కష్టమే. రేపో మాపో పిల్లలు స్కూలుకెళ్ళాక నేనే వస్తాను. సరేనా'' అంది వసుధ.



ఇంతలో బేరర్ కాఫీ తీసుకొని రావడంతో, కాఫీ తాగుతూ మరో ఐదునిముషాలు గడిపి ఎవరిళ్ళకు వాళ్ళు దారితీశారు.

★ ★ ★

కాలింగ్‌బెల్ మోతకు తలుపు తెరిచిన సౌభాగ్య ఆనందంగా ''రావే! నిన్నటినుండీ ఎదురుచూస్తున్నా. నిన్ననే వస్తావనుకున్నా'' అంటూ వసుధ చేతుల్ని పట్టుకొంటూ లోపలికి నడిచింది సౌభాగ్య. కూర్చోవే అంటూ తను లోపలికి వెళ్ళింది.

అంతపెద్ద హాలుని, ఫుల్లీ ఫర్నిష్డ్ గదులనీ చూస్తూ, మనసులో ఆశ్చర్యపోతూ 'సౌభాగ్య వాళ్ళు ఏదో కాస్త ఉన్నవాళ్ళనుకున్నాను కానీ ఇంత ఐశ్వర్య


వంతులనుకోలేదు' అనుకు టూ కళ్ళు విప్పార్చుకుని మ స్తూ వుండిపోయింది. ఐశ్వర్యపు చిద్విలాసం ఆ భ వనంలోని ప్రతి అంగుళం చా …తోంది. కర్టెన్స్‌కి కట్టిన చిరుమువ్వల సవ్వడి …రీ మరీ వినేలా ఉంది.

ఏదో తన చిన్ననాటి ఫ్రెండేగదా అని పిలిపించింది గానీ, తనింటిని సౌభాగ్య ఇంటితో పోల్చి చూసుకుం టూ మనసులో కొంచెం కించపడుతూ 'ఎందుకు పిలిచావా' అనుకుంది కూడా.

మంచినీళ్ళు తీసుకొచ్చి అందించింది సౌభాగ్య.

''పిల్లలేరి? బయటకు వెళ్ళారా'' అడిగింది వసుధ.

''ఆ... వాళ్ళెప్పుడూ బయటే వుంటారు. నేనెంత చెబుతున్నా వినకుండా ఆయన పిల్లల్ని రెసిడెన్షియ స్కూల్‌లో చేర్పించారు. సెలవులప్పుడు కూడా వాళ్ళని రానివ్వరు డిసిప్లిన్ పోతుందని. మేమే వెళ్ళి చూసి వస్తుంటాం. ఏ ఆర్నెల్లకో ఓసారొచ్చి వారం వుండి వెడతారు. ఆ వారం రోజులే కాస్త సందడి. ఆ తర్వాత నుండి ఇదుగో ఇలా ఒక్కతిని బిక్కు బిక్కుమంటూ ఖైదీలా పడుండాలి'' అంది ఆవేదనగా సౌభాగ్య.



'ఇన్ని లగ్జరీలున్న ఇంట్లో యుగాల్ని క్షణాల్లా గడిపేయొచ్చు. అతిశయపు మాటలు గాకుంటే తోచకపోవడం ఏంటి' అని మనసులో అనుకోకుండా వుండలేకపోయింది వసుధ.

''అదేంటే, మరీ జైల్లా ఫీలుస్తారేం ఇంటిని. కలర్ టీవీ, కేబుల్ కనెక్షను పక్కన ఫోనూ వుంటే టైమే తెలీదంటారు మా క…లీగ్స్. నాకైతే ఈ ఉద్యోగపు పరుగు పందాలతో ఏ… కుదరదనుకో'' అంది తన హడావుడి జీవితాన్ని ఒ…క్క ముక్కలో వివరిస్తూ.

''నిజంగా నేనలాంటి …జీవితం కావాలనుకున్నానే, కాలంతో పోటీపడు…గా జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలని. …నీ ఇలా గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవలసి వస్తుంది'' అంది భారంగా సౌభాగ్య.

వసుధకి నవ్వొచ్చింది.

''ఎందుకే ఆ నవ్వు'' …డుకుమోత్తనంగా అడిగింది సౌభాగ్య.

''నీకేమో నా ఈ పరు… పందాలు కావాలని వుంది. …కేమో నీలా మా ఇంట్లో కడుపు… చల్ల కదలకుండా కూర్చోవాలని వుంది. మనం కాలేజ్ రోజుల్లో ఏ… కునే వాళ్ళం 'డబ్బుంటే చాలు ఏ ఇబ్బందులూ వుండవని' అలాంటిది ఇప్పు… ఈ డబ్బే నీ కష్టాలకు మూలం అన్నట్లు మాట్లాడుతోంటే నవ్వక ఏం చేయను?''

''సరేలేవే. దూరపు కొండలు నునుపని పెద్దలందుకే అన్నారు గానీ. … లోకి వెడదాం. నీకు నా చేత్తో ఏదయినా చేసి పెడతాను. ఎన్నెన్ని రకాల వం… చేసేదాన్ని, ఎన్నెన్ని ప్రయోగాలు చేసేదాన్ని. అలాంటిది ఈ వంటమనిషి … అన్నీ మరిచినట్లు అయిపోతోంది. ఇద్దరి వంటకు వంటమనిషెందుకు అం… ఈయన వింటారా? 'నీకసలు స్టేటస్ మెయింటెయిన్ చేయడం రాదు' అం… క్లాస్ తీస్తారు. ఈ ఇంట్లోని ఫర్నిచర్‌కీ నాకూ వున్న తేడా, నాలో ఈ ప్రాణం లాంటిదింకా వుండటం, ఇలా మాట్లాడగల్గటం'' అంటూ పకోడీలు వేసే ప్రయత్నంలో పడింది సౌభాగ్య.

అన్ని ఆధునిక సౌకర్యాలతో ఎంతో మోడ్రన్‌గా వున్న కిచెన్‌ని చూస్తూ సంబరపడింది వసుధ. … కలల వంటింటికి ప్రతిరూపంగా కన్పిస్తోందా కిచెన్. సౌభాగ్య అదృష్టానికి, ఐశ్వర్యానికి అసూయ కలిగిన…యినా, సౌభాగ్య మంచితనం, చిన్ననాటినుండీ … సుకొన్న మైత్రీబంధం దాన్ని తుంచి వేసింది. ఇన్నున్నా సౌభాగ్య కళ్ళకింద ఆ నల్లచారలేంటో? … కుంది వసుధ.

వేడి వేడి పకోడీలు తింటూ చిన్ననాటి సంగతులన్నీ కలబోసుకొన్నారు. చిన్నప్పటినుండీ పక్క పక్క ఇళ్ళలో వుండటం, ఒకే స్కూల్లో చదవటం, ఒకే కాలేజీలో చేరటం వల్ల వాళ్ళకెన్ని మాట్లాడుకుంటున్నా ఇంకా బోలెడు కబుర్లు మిగిలిపోయినట్లే వుంది.

''అయ్యో! మాటల్లోపడి మరిచేపోయాను. ఆయనా పిల్లలూ మా బంధువుల ఇంటికెళ్ళి ఈ పాటికి తిరిగి వచ్చుంటారు కూడానూ. ఇక నే వెళ తానే. వెళ్ళక వెళ్ళక ఈ ఒక్క ఆదివారం ఆయన పిల్లలతో బైటికెళ్ళారు'' అంది వసుధ.

''మరి ప్రతి ఆదివారం ఎక్కడికెడతారు? మావారికి మల్లే ఇంటిపట్టున ఉండరా ఏం?'' అడిగింది సౌభాగ్య.

''అదిగాదే. ఆయన జీతం సరిపోక పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నారు. ఆయనా నేనూ చేస్తున్నా ప్రైవేటు జాబులు కావటం మూలంగా గొర్రెతోక బెత్తెడే అన్న…తోంది'' పేలవంగా నవ్వుతూ అంది వసుధ.

ఏమీ మాట్లాడలేకపోయింది సౌభాగ్య. టాపిక్ మార్చేందుకు ''పద నీకు ఇల్లంతా చూపిస్తా'' అంటూ దారితీసింది.

## కన్నడంలో సాక్షి శివానంద్

**'సముద్రం'లో తన అందాలు ఆరబోసిన సాక్షి శివానంద్ ముంబయ్ ముద్దుగుమ్మల ధాటికి తట్టుకోలేక కన్నడ రంగం వైపు వెళ్లిపోయింది. అక్కడ అంతంత మాత్రమే అయినా చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ప్రముఖుల సరసన నటిస్తోంది. ఏది ఏమయినా లేలేత అందాల సుందరి సాక్షిని మనం తొందరగానే మర్చిపోయాం.**

**-ప్రియ**

ఒక్కో రూమ్‌నీ, ఆధునా రంగా అమర్చిన ఫర్నీచర్‌ని చూస్తూ 'డబ్బుకున్న మహిమ అమోఘం' అనుకుం ది వసుధ.

మళ్ళీ ''ఆ పక్కది ఎవరై వస్తే వాడుకునేందుకు బెడ్‌రూమ్, ఇదుగో ఇదేమో మాది, ఆ పక్కన పి లది'' అంటూ తమ బెడ్‌రూంలోకి దారితీసింది సౌభాగ్య.

లోపలికి కాలు పెడుతూనే బొమ్మలా నిలబడిపోయింది వసుధ.

హంసతూలికా తల్పాన్ని రిపించే డబుల్‌కాట్ ఓపక్క, పెద్ద కలర్ టీవీ మరోపక్క, టేబుల్, చిన్న షె ) మరోమూల, జలపాతంలా అన్పించే ఫౌంటెన్, ఏసి చల్లదనంతో, ె ంట్ పరిమ ళంతో సుభాళి

## ముంతాజ్‌కి సమస్యలు

అందాల భామ ముంతాజ్‌కు పాపులారిటీతోపాటు సమస్యలు కూడా పెరిగిపోయాయి. ముంతాజ్ కథానాయికగా ఆమె పేరుతోనే తీస్తున్న సినిమాకి డైరెక్టర్‌గా వున్న బాబా గణేష్ ముంతాజ్ తమను ఇబ్బందులకు గురి చేస్తోందని సినిమా యూనియన్‌కి ఫిర్యాదు చేశాడు. తనకు చెప్పిన కథ కటి, తీస్తున్నది మరొకటి అని ముంతాజ్ మొం పెట్టుకుంటోంది. అంతే కాకుండా ఆమెపై కరకాల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే పాపం ముంతాజ్ తరపున మాట్లాడే వాళ్లెవరూ లేరట.

-శివశ్రీ


స్తోంది. పెద్ద హాలుని మరిపిస్తున్న ఆ బెడ్‌రూమ్, బెడ్ ల్యాంప్ నానుకుని వున్న బాల్కనీలో అమర్చిన కేన్ ఉయ్యాల, ఏ కిటికీనుండి చూసినా కళ్ళకి హాయిని కలిగించేలా గార్డెన్‌లోని పచ్చని చెట్లు, ఎంతటి చికాకుతో ఉన్నవారయినాసరే, ఆ గదిలోకి రాగానే ఇట్టే రిలీఫ్‌ని పొందచ్చు. ఎంతటి జడులైనా ఎంతటి వారయినా 'రతీ మన్మథుల్లా' మారి తీరతారు అనుకుంది వసుధ.

ఆ బెడ్‌రూమ్‌కి అటాచ్ అయిన బాత్‌రూమ్‌ని చూస్తూ మరీ ఆశ్చర్యపోయింది. తమ హాలంత ఉంది బాత్‌రూం. ఓ పక్క టబ్, మరోపక్క అద్దాలు అమర్చిన గోడ, ఎన్నో రకాల షాంపులు, పేరు తెలీని సౌందర్య పోషకాలు అమర్చిన గాజ్ షెల్ఫ్‌లు. ఎంత కాదనుకొన్నా అసూయ రేగకుండా ఉండటం కష్టమైంది వసుధకి. అది తన ముఖంలో కన్పించకుండా ఉండటానికి చాలా ప్రయత్నం చేయవల్సి వచ్చింది.

కిచెన్‌లోనే గాక బెడ్‌రూంలో కూడా ఫ్రిజ్ ఎందుకో అనుకుంది. ఫ్రిజ్‌మీద పెట్టిన ఫోటోలోని సౌభాగ్య భర్తని చూస్తూ, అప్పటికీ ఇప్పటికీ ఉన్న మార్పల్లా కాస్త బట్టతల అనుకుంది.

అందమైన భర్త, అంతులేని ఆస్తి, ఇన్నున్నా సౌభాగ్య ఎప్పటిలాగే అతి మామూలుగా వుండటం ఆశ్చర్యాన్ని కలిగించినా, అది ఆమె 'సంస్కారం' అన్పించగా ఆమె మీద ఎంతో ఆత్మీయత పెరిగింది.

అందుకే మనస్ఫూర్తిగా-



''నిన్ను వచ్చే ఆదివారం వచ్చి తీసుకువెడతానే మా పొదరింటికి. ఇప్పటికి సెలవు ఇప్పించు'' అంది నవ్వుతూ.

''అప్పుడేనా? ఇవాళ ఎన్నో ఏళ్ళ తర్వాత సంతోషంగా ఉన్నాను'' అంటూ లోపలకెళ్ళి కుంకుమభరిణె తీసుకొచ్చి బొట్టుపెట్టి, చీరా జాకెట్ వసుధ చేతిలో పెట్టింది. ఇంకా బుట్టలో పిల్లలకు పళ్ళు, స్వీట్స్ పెట్టి ఇచ్చింది.

''ఎందుకే ఇవన్నీ'' అంది మొహమాటంగా వసుధ.

''నా మనసుకెంతో ఉల్లాసాన్ని, ఊరటని కలిగించిన ప్రియనేస్తానివి. ఈ మాత్రం నేనిచ్చుకొంటే అది తప్పా?'' అంది అప్యాయంగా సౌభాగ్య. ఇక కాదనలేకపోయింది వసుధ.

★ ★ ★

రోజులు వేగంగా పరుగులు పెడుతున్నాయ్. సౌభాగ్య ఓ రెండుసార్లు, వసుధ నాలుగైదు సార్లు ఒకరింటికి ఒకరు వెళ్ళడం జరిగింది. కలుసుకొని గడిపేది ఒకే గంటయినా ఇద్దరికీ అదెంతో రిలీఫ్‌ని కలిగించేది.

★ ★ ★

తలుపు చప్పుడవడంతో వంటిల్లు సర్దుతున్న వసుధ 'ఇంత రాత్రిపూట ఎవరబ్బా?' అనుకుంటూ వెళ్ళి తలుపు తెరిచింది. ఎదురుగా సౌభాగ్య. అదిగాదు ఆమె చేతిలో వున్న సూట్‌కేస్‌ని చూస్తూ ఆశ్చర్యపోయింది వసుధ.

''ఏంటే ఈ వేళలో అంటూ నాలుక్కర్చుకుని, రా... రా...'' అంది.

''ఆయన కలకత్తా వెడుతూ నన్ను మా వాళ్ళింటికి పంపారు. ఈరోజే ఆయనా తిరిగి రావలసి వుంది. మరే కారణం చేతనో రాలేదు. ఆయన దగ్గరుంటుందన్న ధీమాతో నేను నా బ్యాగ్‌లో ఇంటి కీస్ పెట్టుకోలేదు. దాంతో ఇదుగో నీకిలా శ్రమ...'' అంది మొహమాటంగా సౌభాగ్య.

''ఛ... పూర్కోవే. ఇందులో శ్రమ ఏముంది లే. రా కాళ్ళు కడుక్కో. కూర అయిపోయిందే. అన్నం వుంది, పెరుగుంది కాస్త తిను ముందు'' అంది వసుధ.

''ఆరోజు చేశావ్ చూడే పండుమిరపప్పచ్చడి, అదుంటే వెయ్యి చాలు. పెరుగ్గూడా అక్కర్లేదు'' అంది సౌభాగ్య.

ఆమె అలా చనువుగా తనక్కావలసింది అడగటం వసుధకెంతో సంతోషాన్ని కల్గించింది.

సౌభాగ్య భోంచేస్తూ అడిగింది ''పిల్లలు పడుకున్నారులా వుంది. మీవారున్నారా?''

''ఆయనొచ్చేస్తారిక'' అంటూండగానే మాధవరావు వచ్చారు.

''నమస్కారమమ్మా. బాగున్నారా'' అనడిగాడు చిరునవ్వుతో.

''ఆ... బాగున్నానండి'' అంది సౌభాగ్య.

ఎంత చక్కగా నవ్వు తూ పలకరించాడీయన. అదే తన భర్త బాగా డబ్బున్నవా రితో తప్ప వేరే వాళ్ళత మాట్లాడడు. ఎంత బిచ్చగాడు సుకు కూర్చుంటే అంత ప్రిస్టేజ్‌లా భావిస్తారు. ఏపుగోరుతునం ఏ మాత్రం ఉండదు. ఇంతలో స్నానం చేసివచ్చిన మాధవరావ్ ఫోంచేసి ''వసూ! నేను డాబా మీద పడుకొంటా, మీరి ద్దరూ ఇక్కడే పడుకో తి'' అంటూ దుప్పటీ చాప తీసుకొని పైకెళ్ళారు.

''ఛి... నేను రావడం వల్ల పాపం ఆయన అలా...''

''అదేం లేదే. సమ్మ ర్‌లో మాకు మామూలే. ఇంట్లోకి సరిగ్గా గాలి రాదని, కరెంట్ పోతూంటుం ది డాబామీద పడుకోవడం అలవాటే. పద మనం వెళ్ళి పడుకొందాం. మళ్ళీ పొ ద్దుటే లేవాలిగా'' అంది వసుధ.

వసుధా వాళ్ళ బెడ్ రూమ్‌లోకి వెడుతూనే, వస్తోన్న మల్లెపూల పరిమళానికి పరవశిస్తూ నిలబడిపో యింది సౌభాగ్య. ఆ రూమ్‌ని పరికించి చూసింది. 'గోడమీద న్న ఆది

## (అ)మీషా అలక

ఈమధ్య ముంబయ్‌లో ఓ ఎగ్జిబిషన్‌కి మాధురీదీక్షిత్, కాజోల్, హేమ మాలిని, ఈషా డియోల్ రింకీ ఖన్నా మొదలైన వారు అటెండ్ అయ్యారు. ఆ కార్యక్రమానికి అమీషా పటేల్ కూడా వచ్చింది. అయితే అందరూ ఫొటోలు దిగుతూ, జర్నలిస్టులక ఇంటర్వ్యూలిస్తున్నారట. అమీషా మాత్రం ఓ మూలకు వెళ్లి కూచుని నా నెక్స్ట్ సినిమా రిలీజ్ అయిన తర్వాతే నేను ఇంటర్వ్యూ ఇస్తానని అలిగి కూర్చుందిట. ఎందరు ఎన్ని విధాల చెప్పినా వినలేదట. ఆమె ప్రాబ్లెం ఏమిటో మరి!

-ప్రియ



దంపతులైన ఉమామ హేశ్వరుల ఫొటో వేసిన మల్లెపూదండ నుండి వచ్చే సువాసనే ఆ గదిని పరిమళ భరితం చేస్తోంది' అనుకుంది సౌభాగ్య.

'ఆర్టిఫిషియల్ సెంట్ కన్నా, ఈ మల్లె, సన్నజాజుల పరి మళం ఎంత బావుంటుం ది' అనుకుంటూ మరోసారి గుండెల నిండుగా ఆ పరిమళాన్ని ఆస్వాదించిం దామె.

''ఓహ్! నీకూ వుం ఈ అల వాటు. ఆయనకి ఇల్లు ప ముఖ్యంగా బెడ్ రూమ్ ఇలా పూల పరిమళంతో వుండాలన్న కోరిక. మీల మంచి సెట్స్ కొనలేంగా అంతం డబ్బులు ఖర్చుపెట్టి. అం దుకే ఏ సీజన్‌లో దొరికే పూలని ఆ సీజ న్‌లో తెచ్చి ఇలా ఫొటోకి దండ వేస్తారు. ఎందుకలా అంటే 'భక్తికి భక్తి-రక్తికి రక్తి' అంటారు అంది వసుధ నవ్వుతూ.

''ఏదయితేనేం. చక్కగా నిద్ర పడుతుంది'' అంది సౌభాగ్య మంచం మీద వాలుతూ.

''ఆ కాస్త ఆగవే. నీక మీఠా పాన్ ఇష్టంగా. వేసు.'' అంటూ పాన్ అందించిం వసుధ.

''ఇదిప్పుడెక్కడినుండి వచ్చిందే?''

''నాకు మీఠాపాన్ అంటే ఇష్టమని ఆయన అప్పుడప్పుడు తెస్తుంటా ఇందాకే ఇచ్చారు. నీకూ ఇష్టమేగా అని దాచాను'' అంది వసుధ.

'నేనూ ఈ విషయం భర్తకెన్నిసార్లు చెప్పాను. కానీ ఏం లాభం. ఒక్కసారైనా ఆయన తన చేత్తో కాసిన్ని మల్లెపూలుగానీ, ఇలా పాన్‌లు గానీ తెస్తేనా' అనుకుంది సౌభాగ్య భారంగా.

★ ★ ★

''ఊ! లేచావా? ఇందాక చూస్తే పడుకొనే ఉన్నావ్. ఎనిమిదింటికి లేచే అల వాటేమో అనుకుని లేపలేదు'' అంది వసుధ జడ వేసుకుంటూ.

''అబ్బ! ఎన్నో ఏళ్ళ తరువాత హాయిగా కంటినిండా నిద్రపోయానే'' అంది సౌభాగ్య.

వింతగా చూసిందామె వంక వసుధ.

''నిజం వసూ! నేనేమో మంచి సెంట్స్ తెప్పించి మా బెడ్‌రూమ్‌ని పరిమళ భరితంగా చేస్తాను, మీవారిలా మరి మావారికి పూలుతెచ్చే అలవాటు లేదు. మాంచి సెంటెడ్ అగర్‌బత్తీలు వెలిగించి ఉంచుతాను. కానీ ఏం లాభం, అర్ధరాత్రి దాటాక తప్పతాగి వస్తారు. ఆయనింట్లోకి అడుగుపెట్టడం ఆలస్యం ఈ సువాస నంతా ఆవిరయిపోతుంది నా మనసులోని కోరిక లాగానే. మీవారు రాగానే స్నానం చేసి గానీ ఈ రూమ్‌లోకి అడుగుపెట్టలేదు. నేనది గమనించాను. మావారో, అలాగే ఆ చెమట బట్ట లతో వాలిపోతారు. కనీసం కాలికున్న బూట్లు, సాక్స్ కూడా తీయరు. నేవెళ్ళి సాక్స్ తీయగానే వచ్చే దుర్గంధం కడుపులో తిప్పిపారేస్తుంది. ఒక్కోసారి వాంతి చేసేసుకుంటారు. అప్పుడు 'నరకం' అన్నది ఎక్కడో లేదనిపిస్తుంది. అదంతా క్లీన్ చేసి పడుకొనే సరికి, ఏ మూడో దాటుతుంది. ఆ తర్వాతయినా ఆ వాసనకి ఆదమరచి నిద్రపోయేలా వుంటుందా. కాస్త కళ్ళంటుకొనే సమయానికి ఈయనగారి భయంకరమైన గురకతో తెలివొచ్చేస్తుంది. ఇంటి పట్టునుంటాను కాబట్టి మధ్యాహ్నమే కాస్త కునుకు తీస్తా. అదీ ఎవరూ వచ్చి డిస్టర్బ్ చేయకపోతే.

కంటినిండా నిద్ర లేకపోతే నాలాగే తయారువుతారు.

నువ్వన్నావ్ 'ఇంత ఐశ్వర్యం వుండీ ఇలాగయ్యావేంటని' కారణం తెల్సిందిగా కదూ.

ఐశ్వర్యం లేకున్నా నీకు ప్రేమించే భర్త, నీ వెన్నంటి వుండే పిల్లలు. నీ కళ్ళింకా అప్పటి కాంతులు వెదజల్లు తున్నాయ్. వసూ! ఇప్పుడు చెప్పవే, డబ్బు అన్నీ సమకూర్చలే దని ఒప్పుకుంటావ్‌గా!''

సమాధానం చెప్పలేక అలానే చూస్తూ వుండిపోయింది వసుధ.